“ఎవరైనా ఇద్దరు భార్యలు కలిగి ఉండి, వారిలో ఒక భార్య వైపునకు ఎక్కువగా ఆకర్షితులై ఉంటే (అన్నింటా ఆమెకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నట్లయితే) పునరుత్థాన దినమున అతడు శరీరం ఒక వైపునకు వంగి ఉన్న స్థితిలో వస్తాడు.”

అబూ బురైరహ్ (రదియల్లాహు అన్హు) ఉల్లేఖనం: “ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికినారు: “ఎవరైనా ఇద్దరు భార్యలు కలిగి ఉండి, వారిలో ఒక భార్య వైపునకు ఎక్కువగా ఆకర్షితులై ఉంటే (అన్నింటా ఆమెకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నట్లయితే) పునరుత్థాన దినమున అతడు శరీరం ఒక వైపునకు వంగి ఉన్న స్థితిలో వస్తాడు.”
[ప్రామాణికమైన హదీథు] [అబూదావూద్, అత్తిర్మిదీ, అన్నసాయీ, ఇబ్న్ మాజహ్ మరియు అహ్మద్ నమోదు
చేసినారు:]

ఎవరికైనా ఒకరి కంటే ఎక్కువ మంది భార్యలు ఉండి, ఖర్చు విషయంలో, వారికి ఇల్లు సమకూర్చే విషయంలో, వారికి దుస్తులు సమకూర్చే విషయంలో మరియు వారితో రాత్రి గడపడం వంటి విషయాలలో తన భార్యలను సమానంగా చూడకపోతే, పునరుత్థాన దినాన అతని శరీరం సగం వంగి ఉంటుంది; మరియు అతని శరీరం వంగి ఉన్న స్థితిలో రావడం అతని అన్యాయానికి శిక్ష అని ఈ హదీథులో ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం మనకు తెలియజేస్తున్నారు.

http://sunnah.global/hadeeth/te/show/58125